'జ్యోతి' మాసపత్రిక వ్యవస్థాపక మేనేజింగ్ ఎడిటర్

# వి. వి. రాఘవయ్యగారి స్మారక

# ఆహ్లాదకర కథల పోటీ!

**బహుమతుల మొత్తం : రు. 18,000/- :: ఒక్కొక్క కథకు రు. 1,500/- చొప్పున 12 బహుమతులు!**

సినిమాలు కానీండి, సాహిత్యం కానీండి - అవి రెండు రకాలుగా చూసేవారిని, చదివే వారిని ప్రభావితం చేసి ఆకట్టు కుంటాయి. మనసును కలచివేసి ఆలోచింపజేసేవి కొన్నీ, మనసును చికాకుల నుండి తప్పించి ఆహ్లాదపరచేవి మరికొన్ని. ఈ రెండు రకాల్లోనూ నిష్ణాతులైన వారు అద్భుత ఫలితాలు సాధించి ప్రజాజీవనాన్ని ఉత్తేజపరిచారు. ఆహ్లాదపరిచే రచనలు చదివితే మనసు తేటబారుతుంది. తద్వారా కుటుంబంలోనూ, బైటి పరిచయస్థులతో మెలిగేటప్పుడూ ఆ తేటబారిన ఆహ్లాదకర మనసు ప్రవర్తించే విధానం సజావుగా ఉండి తోటివారి మెప్పు, మన్నన పొందేలా చేస్తుంది. తద్వారా సభ్య సమాజంలో నిర్మలమైన మనసుతో మనుగడ సాగించే వెసులుబాటు కలుగుతుంది. ఇది మంచి సమాజం రూపుదిద్దు కోవడానికి పరోక్షంగా దోహదపరడుతుంది. అందుకే - ఈ

**ఆహ్లాదకర కథల పోటీ!**

## రచయిత / రచయిత్రులకు సూచనలు

- కథాంశం ఏదైనా ఆహ్లాదకరంగా ఉండాలి. నీతులను గానీ, సందేశాలను గానీ, క్లిష్టమైన విషయాలను గానీ చెప్పాలనుకున్నా అవి ఈ ఆహ్లాదకర చట్రంలో సజావుగా ఇమిడిపోవాలి.
- ఇంతకు ముందు ఎక్కడా ప్రచురితం కాని/పరిశీలనలో చేని రచనల్ని మాత్రమే పోటీకి పంపాలి. హామీపత్రం తప్పనిసరి!
- కథలు వ్రాతప్రతిలో 10-12 పేజీలు ఉంటే ఉభయతారకం!
- అను, ఐలీప్, లేఖిని, బరహ, యునికోడ్, విజన్ - చిత్ర, మేఘన, శ్రీలిపి లలో టైపు చేసిన వారు సాఫ్ట్ కాపీలు సిడిలలో పంపవచ్చును. ఇ-మెయిల్ ద్వారా కథల సాఫ్ట్ కాపీలు పంపినా హార్డ్ కాపీలు తప్పనిసరిగా పంపాలి.
- తగినన్ని పోస్టలు స్టాంపులు అంటించిన స్వంత చిరునామాగల కవరు జతచేసిన వారికి మాత్రమే ప్రచురణకు స్వీకరింప బడని కథలను త్రిప్పి పంపడం జరుగుతుంది. అయినా, పోస్టల్ మిస్సింగ్‌స్‌ను దృష్టిలో ఉంచుకుని, జెరాక్స్ కాపీలు ఉంచుకోవడం మంచిది.
- బహుమతులు పొందని కథల్లో కొన్ని సాధారణ ప్రచురణకు స్వీకరించబడతాయి. ఆ వివరాలు 'రచన'లో ప్రచురింప బడతాయి. వాటికి ప్రత్యేకంగా పారితోషికం అంటూ ఉండదు.
- న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు.
- కథకులు తమ చిరునామా; ఫోన్ నెం; ఇ-మెయిల్ వివరాలు స్పష్టంగా రాయాలి.
- పొట్టిపేర్లు, కలంపేర్లు ఉపయోగిస్తుంటారు కొందరు కథకులు. అంచేత చెక్కుల మీద రాయాల్సిన పేరు స్పష్టంగా తెలియజేయాలి.
- ఇంతకుముందు కొన్ని సందర్భాలలో కొందరు కథకులు ఫలితాల ప్రకటన తర్వాత తమ కథలను ప్రచురింపవద్దని కోరారు. ఇది సత్సంప్రదాయం కాదు. న్యాయనిర్ణేతల నిర్ణయాన్ని ఆమోదించ యిచ్చగించని వారు పోటీలలో పాల్గొనకుండా ఉంటే మంచిది! అలాగే ప్రచురణ గురించి ఒత్తిడి తెచ్చే వారి కథల ప్రచురణ జరగకపోయే అవకాశం ఉంది.

**ఈ 'ఆహ్లాదకర కథల పోటీ'ని స్పాన్సర్ చేస్తున్నది**
**'జ్యోతి' వి.వి. రాఘవయ్యగారి కుమారులు శ్రీ వెల్లంకి జయదేవ్‌గారు**

**ముగింపు తేది : అక్టోబరు 20, 2012 :: ఫలితాల ప్రకటన : సంక్రాంతి (జనవరి, 2013) సంచికలో**

రచనలు పంపవలసిన చిరునామా :

'రచన' ఇంటింటి పత్రిక ; 1-9-286/2/P ; విద్యానగర్ ; హైదరాబాద్ - 500 044

సంపుటి : 12
సంచిక : 6
సెప్టెంబరు : 2012

238

పేజీలు : 100
వెల :
₹ 25/-

ఇంటింటిపత్రిక

ముఖచిత్రం : ఓ బొజ్జ గణపయ్య :: చిత్రకారుడు : బాలి

చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

పెద్ద కథ :
ఇంటర్నెట్ పెళ్ళిచూపులు!
- రంగనాయకమ్మ 24
అనగనగా ఒక మంచి ఆహ్లాదకర కథ :
ఆద్యంతాల మధ్య అతను
- సింగరాజు రామచంద్రమూర్తి 60
కథాపీఠం కథ : కట్టకడపటి కోరిక
- అరిపిరాల సువర్ణ 68
కథాపీఠం కథ :
గోపాలం బావి
- కర్లపాలెం హనుమంతరావు 74
జమ్మడు
- పాలకొల్లు రామలింగస్వామి 80
కథాపీఠం కథ : ఫంగస్
- సలీం 84

## సీరియల్ రచనలు

శత్రుదేవోభవ
- వసుంధర 11
రామకాండం
- కవన శర్మ 48
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 93

## శీర్షికలు

ఉత్తర రచన 6
అమృతవర్షిణి - డా|| కె.వి.రమణ 7
పజిలింగ్ పజిల్ - 238
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం - వసుంధర 89

## అక్కడక్కడక్కడా

హాస్య కార్టూన్లు

వచ్చే సంచికలో .....
పెద్దకథ :: సౌందరనందం :: 'శివాని'
ఆహ్లాదకర కథ :: గుండు కథ : తంబు

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్, హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యన్.ఆర్.యన్.తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***




ప్రతి ఒక్క మనిషీ ఆశాజీవే! ఆశ అనేదే లేకపోతే మనిషికి పురోగతే కాదు మనుగడే ఉండదు – హద్దులు దాటనంతవరకూ! ఆశ పడడం సధర్మం – అత్యాశకు పోవడం పైశాచిక ధర్మం!

స్థాయికి తగినట్లు సంపాదన ఉండాలనుకోవడం ఉచితం!

స్థాయికి మించిన సంపాదన కోసం ఉచితానుచితాలను మరచి అక్రమ మార్గాలను ఆశ్రయించడం తేరుకోలేని విపరీత పరిణామాలకు దారితీస్తుందన్నది సత్యదూరం కాదుగదా!

తను రాసిన నవల ఒక 'వేయి పడగలు', ఒక 'నారాయణరావు', ఒక 'మైదానం' కు దీటైనదని అందరూ కొనియాడాలన్నది అత్యాశ!

తను తీసిన సినిమా ఒక 'మాయాబజార్', ఒక 'బంగారు పాప', ఒక 'బాటసారి', ఒక 'సీతాకళ్యాణం' స్థాయికి చెందుతుందని విర్రవీగడం అత్యాశ!

తను చిత్రించిన చిత్రాలు ఒక దామెర్ల రామారావు, ఒక బాపు, ఒక వడ్డాది పాపయ్య గారల స్థాయి కళాఖండాలని భ్రమపడడం అత్యాశ!

తన సృజన తన స్థాయికి తగినట్లుగా అందరిచేతా కొనియాడబడితే చాలనుకోవడం ఆశ! అదే తన మార్గంలో శిఖరాగ్రాన్ని అందుకోవడానికి తొలి సోపానం!! ఆశ అత్యాశలకు మధ్యనున్న అతి సన్నటి గీతను గుర్తించగలిగి అంతఃచక్షువుతో తన భవిష్యత్తును వీక్షించగలిగిన వాడే మహాజ్ఞాని!!!

**238**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తరం రచన

'రచన' ఆగష్టు సంచికలో "పంపకాలు" కథ గొప్పగా వుంది. పట్నంలో ఆఫీసులో ఉద్యోగం చేసే, పల్లెటూళ్లో వ్యవసాయం చేసే ఇద్దరు అన్నదమ్ముల మధ్య వారసత్వపు ఆస్తి పంపకం తెచ్చి పెట్టే సమస్యలని రైతులు నిరంతరమూ పడే కష్టాల నేపథ్యంలో రచయిత చక్కగా విశ్లేషించారు. ఈ విశ్లేషణకు రచయిత చూపిన వినూత్న (నాకు తెలిసి నంతవరకూ) పరిష్కారం ఈ కథని శిఖరాగ్రాన నిలబెట్టింది. 'రాచకొండ రచనా పురస్కారాన్ని అందుకొంటున్న సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డిగారికి అభివందనాలు!

అర్నాద్‌గారి "సమస్య"ని, 'చందమామ రావే, జాబిల్లి రావే' అంటూ వెండిగిన్నెలో బువ్వపెట్టి, నెలల వయసున్న పిల్లల చేతులకి పగులగొట్టినా ఫర్వాలేదంటూ ఐ-ఫోన్‌ని కూడా అందిస్తూ తినమని వెంటబడకపోతే అది మాతృత్వానికి మచ్చ తేవడమేనని భావించే తల్లులంతా తప్పక చదవాలి. ఈ కాలపు పిల్లల పెంపకాన్ని సునిశితంగా పరిశీలించి, చక్కగా విశ్లేషించిన అర్నాద్‌గారికి అభివందనాలు!

*- తాడికొండ కె. శివకుమార శర్మ (హెర్న్‌డన్ - వర్జీనియా)*

శ్రీమతి వీరవెంకట వాణీ సత్యవతీ, శ్రీమతి శేషశాయి కామేశ్వరీ స్మృత్యర్థం కథాపీఠం పురస్కారాలందజేసిన 'ఎలక్ట్రాన్'గారికి శుభాశీర్వాదాలు! పురస్కార గ్రహీతలకి శుభాభినందనలు!

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో మోచర్లవారి కుటుంబానికి మా కుటుంబానికి గల మైత్రీ బంధం ఎంతో దృఢమైనది. శ్రీమతి శేషశాయి కామేశ్వరిగారి భర్త శ్రీ మోచర్ల కాంతారావు మాకు ఆత్మీయ మిత్రులు. సాహితీ పిపాస, కళాభిరుచి, పరిహాస ప్రసంగ రసికతగల రసజ్ఞులు. సృజనాత్మక చిత్రకళాకారులు. ఆయన రాని రోజున నర్సాపురం స్టేట్ బ్యాంక్ యావత్తూ బెంగపెట్టుకొని డీలా పడి, ఆయన కోసం ఎదురు చూపులు చూస్తూంటుంది!

అటువంటి కాంతారావుగారికి చేదోడు వాదోడుగా వుండే పరమానుకూలవతి శ్రీమతి కామేశ్వరిగారు. అతిథి మర్యాదల్లో వారికి వారే సాటి!

ఆమె హఠాన్మరణం బంధుమిత్రులందరినీ కలచివేసిన దురదృష్టకర సన్నివేశం. పావన శ్రీ వంశీ, ప్రణవామృత - అనే వారి అమ్మాయిల చక్కని పేర్లలోనే ఆ దంపతుల కళాభిరుచి అభివ్యక్తమౌతుంది.

ఈ 'ఎలక్ట్రానిక్' యుగంలో శ్రీమతి శేషశాయి కామేశ్వరిగారి స్మృత్యర్థం కథాపీఠం పురస్కారం అందజేసి, ఆ వదినా మరదళ్ల ఆప్యాయతకి ఉపాయనంగా ఈ బహుమానం అందజేసిన ఎలక్ట్రాన్‌గారికి ప్రత్యేక అభినందనలు!

'రచన'కి సముచితంగానే శుభాకాంక్షలు!

సాహితీవేత్తలకి సరైన బహుమానం - ఈ పురస్కార నీరాజనం!

*- పొన్నపల్లి శ్రీరామారావు(బెంగుళూరు)*

పజిలింగ్ పజిల్-237లో 12 నిలువుకి ఇచ్చిన ఆధారం ప్రకారం చదువరి 'మిథునం' అని నింపాలి. కాని 18 అడ్డానికి గల ఆధారం వలన 'మిధునం' అని నింపాల్సి వస్తుంది. నిర్వాహకుడికి థ-ధల తేడా తెలీదా? లేక చిత్రం పేరు మిధునమా? ఈ పజిల్లో 17 నిలువుకి ఆధారం ఇవ్వలేదు. గతంలో 235వ పజిల్ 32 నిలువుకి ఆధారం ఇవ్వక పరిహరించారు. ఈ అవకతవకలనే పరిహరిస్తారో లేక పోటీనే పరిహరిస్తారో పఠితలెలా ఊజ్జాయించగలరు?

*(నిర్వాహకుడి పొరపాటే! సో సారీ! - సుధామ)*

'విషయసూచిక'లో సీరియల్ పేరు 'శతృదేవోభవ' అని వస్తున్నది - శత్రు... అని కదా రాయాలి? శతృ అని రాస్తే కొందరు శత్రి అని పలుకుతారు. కృష్ణను క్రిష్ణ అని పలకడం మనం వింటున్నదే.

*- కిల్లంసెట్టి వెంకటరమణ (జయపురం-ఒడిశా)*

*('శతృ' అని వ్రాయడం పొరపాటే! ఈ సంచిక నుంచి సవరించడం జరిగింది. - సం॥)*

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్ధన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) - నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!*

*ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. ఆగస్టు, 2012 'రచన'లో ప్రచురింపబడిన -* **మా తోట : కొత్తింటి సునంద ; భూదేవతమ్మ : అరిపిరాల సత్యప్రసాద్** *- కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసే చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.*

*- సంపాదకుడు*

# ఇంటర్నెట్ పెళ్ళి చూపులు!

పెద్దకథ

ఇంకా తెల్లారే లేదు. అప్పుడే మాటలా అమ్మకీ, అమ్మమ్మకీ! ఏం ముంచుకొచ్చింది, అబ్బ, గోల గోల!

దుప్పటి చెవుల మీదకి లాక్కుని రాంబాబు మళ్ళీ నిద్రకి పడ్డాడు. దుప్పట్లోకి దూరి పోతు న్నాయి వెనక వరండా లోంచి దూసుకొచ్చే గోల మాటలు.

"అమ్మా, రామూకి ఇరవై తొమ్మిదేళ్ళు నిండి పోయినట్టే నిన్నటితో. ఇవ్వాల్టి నించీ ముప్పై మొదలు! ఇంకా పెళ్ళి లేదు! రాత్రసలు నాకు నిద్ర పట్టలేదు."

"నాకు మాత్రం పట్టిందా నిద్ర? చెప్తే వింటాడా, పెడతాడా? తెనాలి వాళ్ళ సంబంధం ఎంత మంచిది! పిల్ల తెల్లగా బొమ్మలా వుంటుందంట! చూస్తే నచ్చేదే. ఒక్క సారి చూడమంటే వీల్లేదంటాడు."

"అప్పుడే ఇరవై తొమ్మిది నిండి పోయాయమ్మా! నిన్న మొన్న పుట్టాడు. అప్పుడే ముప్పయ్ వచ్చాయా! వాళ్ళ నాన్న వుంటే ఎంత సంతోషించే వారో! నిద్రే పట్టలేదు నాకు రాత్రి. అందుకే లేచి పోయాను."

"నిజమే, వాళ్ళ నాన్న వుంటే ఈ పాటికి వంగదీసి తన్ని పెళ్ళి చేసేవాడే. మొగ దిక్కులేని సంసారం. ఏం చేస్తాం, జరిగింది అలాగ. రాత్రంతా అదే ధ్యేస నాకు. నీ కన్నా ముందే లేచాను. ఈ ఏడాదన్నా అయిపోవాలి. గట్టిగా చెప్పు వాడికి."

"అమ్మో, నేను చెప్తే అసలే వినడు. గట్టిగా చెప్పినా లేదు, మెత్తగా చెప్పినా లేదు. నలభై దాటాక చేసుకుంటాడేమోలే."

"అప్పుడెవరు చేసుకుంటారు వీణ్ణి?"

"అదే నా భయం. నువ్వే గట్టిగా చెప్పమ్మా! నా మాట అసలే వినడు."

"పిచ్చా నీకు? మూడేళ్ళ నించీ మొత్తుకుంటున్నాం. ఏం విన్నాడు? ఉద్యోగం చేసుకుంటున్నాడుగా? బతుకు దెరువు వుంది. వయసుని బట్టి ముద్దూ ముచ్చటా వుండొద్దా? అసలు పాతికేళ్ళకే అవ్వాలి."

"అదేనమ్మా. చెప్పు వాడికి గట్టిగా. నీ మాట కొంచెం వింటాడు."

"సరే, లేవనియ్యి వాణ్ణి."

"వయసు పెరుగుతోంటే అందం తగ్గుతుందమ్మా! ఇంకో రెండేళ్ళు పోతే తల్లో తెల్ల వెంట్రుకలు మొదలవుతాయి. వాళ్ళ నాన్నకి పాతికేళ్ళకే బట్టతల! వీడికి నయమే ఇంకా. వీడి జుట్టు నల్లగా నిగ నిగలాడుతూ నల్ల పట్టులా వుంటుంది. చక్కటి కళ్ళు! చక్కటి ముఖం! మన పిల్లాడని కాదుగానీ, ఎంత బాగుంటాడమ్మా! రెండేళ్ళు పోతే అందాలన్నీ మారతాయి."

"సావిత్రీ, ఊరుకో! వాడి అందం ఎటూ పోదులే. పెద్దయినా అందం గానే వుంటాడు. లేవనియ్యి వాణ్ణి."

రాంబాబు అప్పటికే దుప్పటి తన్నేసి లేచిపోయి రుస రుసలాడుతూ వచ్చిపడ్డాడు. "ఇంట్లో ఎవ్వర్నీ నిద్ర పోనివ్వరా మీరు? రాత్రి రెండు దాటాక పడుకున్నాను తెలుసా? అందాకా కొత్త పుస్తకం చదివాను. తెల్లారే లేదు, ఏంటీ గోల గోల చేస్తున్నారు?"

"అవున్నాయనా, మా బాధ మాది."

"ఏం బాధ అమ్మమ్మా నీకు? కన్ను బాధా, పన్ను బాధా?"

"ఇదుగో, ఇన్నాళ్ళూ చెప్పినట్టు కాదు. నీకు ముప్పయ్యో ఏడొచ్చేసింది తెలుసా? ఈ ఏడాదన్నా అయిపోవాలి నీ పెళ్ళి. లేకపోతే ఊరుకునేది లేదు."

"ఏం చేస్తావు? నిరాహారదీక్ష చేస్తావా? నువ్వసలే షుగర్ మనిషివి. టప్పున కోమాలోకి పోతావు."

"నీ కబుర్లకేంలే. బలవంతంగా పడేసి పెళ్ళి చెయ్యాల్సిందే నీకు."

"బలవంతం ఎందుకు? ఎగురుకుంటూనే చేసుకుంటాను. నాకు కావలసిన అమ్మాయిని తీసుకురా!"

"కావల్సిన అమ్మాయి! లోకంలో లేనిదాన్ని తీసుకు రమ్మంటే ఎక్కణ్ణించి తెస్తాం? పీటల పెళ్ళి పనికి రాదు. సూత్రాలూ గీత్రాలూ కట్టవు. కులాలూ వొద్దు, మతాలూ వొద్దు! సరే, నీ ఖర్మ, వెతుక్కో అన్నామా లేదా? నీ విద్దూరాలన్నీ ఎవతి

ఒప్పుకుంటుందీ, ఎక్కడ దొరుకుతుందీ?"

"దొరక్కపోతే పోనియ్యి!"

"పోనివ్వాలా? అంటే పెళ్ళే చేసుకోవా? దొరికిన దాన్నే, పుట్టి పెరుగుతోన్న దాన్నే, కాస్త అందచందాలు చూసి ఒప్పుకోవాలి. తెనాలి వాళ్ళ పిల్ల తెల్లగా..."

రాంబాబు వాకిట్లోకి జారుకున్నాడు. మొహం కడుక్కుని వచ్చేప్పటికి, తల్లి నవ్వు తెచ్చుకున్న మొహంతో కాఫీ తెచ్చి పక్కన పెట్టింది.

అమ్మమ్మ నోరు మళ్ళీ ప్రారంభం!

"ఇదుగో, సంబంధాలు నాలుగేళ్ళ నించీ చూస్తున్నాం. మంచి పిల్లలే దొరికారు. లోకంలో వున్న వాళ్ళు పనికిరారంటే, కొత్తగా పుడతారా?"

అమ్మ నవ్వింది.

"కొత్తగా ఇవ్వాళ పుడితే అది ముప్పయ్యేళ్ళు చిన్నది అవుతుంది రామూకి."

అమ్మమ్మ చేతులు తిప్పింది.

"అది ఎదిగేప్పటికి వీడికి అరవయ్యేళ్ళొస్తాయి. అది చేసుకుంటుందా వీణ్ణి?"

రెండేళ్ళ నించీ అమ్మా, అమ్మమ్మా చేస్తోన్న వెటకారాలన్నీ, వేస్తోన్న టీవీ జోకులన్నీ, అలవాటే రాంబాబుకి. "మీ రిద్దరూ, వాడేసిన జోకులే మళ్ళీ వాడేస్తూ వుంటారు. టీవీలు తెగ చూస్తారుగా? కొత్తవి నేర్చుకోండి! అక్కడేం దొరకవా?"

"చాల్లెద్దూ నీ వేషాలూ! కాలికేస్తే మెడకేస్తావు" అని విసుక్కుంది అమ్మమ్మ.

"అమ్మా, ఉప్పుడు పిండి చేశావా?" – రాంబాబు, అమ్మమ్మని తప్పించుకోవాలని.

"నిన్న అడిగావుగా? చేస్తున్నాలే, పొయ్యి మీద వుంది. రామూ! నిన్నేమీ అడగం. ఒక్క మాట చెప్పు! ఈ ఏడాదన్నా చేసుకుంటావా? అది చెప్పు!"

"ఎలా చెప్పను? నాకు నచ్చే అమ్మాయి ఈ ఏడాదన్నా దొరుకుతుందని చెప్పనా?"

"అమ్మో, అంటే ఇంకెన్నేళ్ళు చేస్తావు? నలభై కూడా దాటాలా?"

"ఏమో, అదే జరుగుతుందేమో!"

"చూడమ్మా, ఏవంటున్నాడో! నలభై నిండాక చేసుకుని, నలభై ఏళ్ళ కోడల్ని తీసుకొస్తాడా ఇంటికి?"

"వాడంతేలేమ్మా సావిత్రీ, ఊరుకో! ఒరే రాంబాబూ, నేను చచ్చిపోయే లోగా పెళ్ళి చేసుకోరా నాయనా! నీ పెళ్ళాన్ని నేనూ చూస్తాను."

"నువ్వు ఈ ఏడాదే చచ్చిపోతున్నావా అమ్మమ్మా?"

"ఏమో, ఎవరికి తెలుసు? యమధర్మరాజు ఎప్పుడు రమ్మంటే అప్పుడు పోవాల్సిందే."

"ఓహో, అతగాడు ఎందుకు రమ్మంటాడు నిన్ను? ఆయనతో నీకు బాగా దోస్తీ వున్నట్టుంది. నా కోసం ఒక్క అమ్మాయిని అడుగు! కాస్త పుస్తకాలు చేత్తో పట్టుకోవాలి ఆ అమ్మాయి."

"చేత్తో పట్టుకుంటే చాలా?" అంది అమ్మ.

"ఆఁ చాలు, పుస్తకాన్ని పట్టుకున్న వాళ్ళు తప్పకుండా దాన్ని తెరుస్తారు."

"నీ కొచ్చిన సంబంధాలన్నీ చదువుకున్న పిల్లలే కదా?"

"ఆ చదువులు సరే, అవి ఎలాగా కావాలి. అవి ఉద్యోగం కోసం. అవే కాదు, కాస్త కథలూ, నవలలూ చదివే జ్ఞానం వుండాలి. అది లేని వాళ్ళు ఎలా వుంటారో తెలుసా? అమ్మమ్మ లాగ వుంటారు, దేవుడో దేవుడో అనుకుంటూ."

అమ్మమ్మ నవ్వి వూరుకుంది, వాణ్ణి చెప్పనియ్యి అని.

అమ్మ, కొడుక్కి నచ్చ చెపుతున్నా ననుకుంటూ, "నీ దగ్గిర బోలెడు పుస్తకాలున్నాయి. ఆ పిల్ల వచ్చాక అవన్నీ చదువుతుందిగా?" అంది.

"ఏ పిల్ల?"

అమ్మమ్మకి చప్పున ఏదో మెరిసింది.

"పుస్తకాలు చదివేటట్టయితే కట్నం తీసుకోను అని చెప్పరా, తప్పకుండా చదువుతానంటుంది."

కట్నం పిచ్చి మాట రాము దగ్గిర ఎప్పుడూ లేదని వాళ్ళకి తెలుసు. నాలుగేళ్ళ కిందటే ఆ వాదనలన్నీ చేసి, ఇక చాలించారు రెండేళ్ళ నించీ. 'మన పిల్లాడు మంచివాడే గానీ, తెలివి తక్కువ వాడు' అనే గట్టి అభిప్రాయానికి వచ్చేశారు తల్లీ

(మిగతా భాగం పత్రికలో చదవండి)

## రంగనాయకమ్మ

### ఆహ్లాదకర కథ!

# ఆద్యంతాల మధ్య అతను

సింగరాజు రామచంద్రమూర్తి



'ఈ అమ్మాయికి ఎంత పొగరు' అనుకున్నాడు అతను.

ఆమె సముద్రపు అలల్లా తల్చుకు తల్చుకు నవ్వుతోంది – ఎందుకో?

అందరికీ అలా యిలా తెల్లవారితే శంకరానికి భళ్లున తెల్లవారింది. అక్కడికి ఒంటిగంట కొకసారి, మూడు గంటల కొకసారి బయటికి పోయి చూశాడు – తెల్లవారకపోయి వుంటుందా అన్న ఆశతో. అల్లా కాకపోగా కన్నుపొడుచుకున్నా కానరాని చిమ్మచీకటి అతన్ని హడలకొట్టటంతో బిక్కచచ్చిపోయి మళ్లీ మంచం చేరుకున్నాడు. ఎప్పుడో సాయంత్రం ఆరున్నరకి పడిన చీకటి మరీ బొత్తిగా భయం భక్తీ లేకుండా మళ్లీ అదే టైము దాకా ఉండిపోవడం అతనికి నచ్చలేదు. పోనీ మామూలు రోజుల్లో అలాగే ఉండవచ్చు కాని దాని దుంపతెగిపోనూ – ప్రాణం మీదికి వచ్చినంత పనయినా మారకపోతే ఎలా? అతను మటుకు ఇన్ని రోజులు రాత్రికి కనీసం పద్దెనిమిది గంటలయినా ఉండాలి అని వాదించినవాడే మరి! కాని గత సాయంత్రం అతని జీవిత పథాన్నే మార్చేసింది.

గత సాయంత్రం దాకా అతనూ మామూలు మనిషే! రెండు పూటలా భోజనం, అన్నిసార్లు టిఫిన్, అంతకు రెట్టింపుసార్లు కాఫీ పుచ్చుకుంటూ అదే జీవిత పరమార్థమని, అలా జీవితాంతం గడిచిపోవడమే తన లక్ష్యమని భ్రమించినవాడే! అటువంటిది ఒక శుభ క్షణాన....

శంకరం వాళ్లు ఉన్న ఇల్లు నాలుగు భాగాలుగా ఉన్న పెద్ద మేడ. అందులో ఒకానొక భాగం గత నెల్లాళ్లుగా ఖాళీగా ఉంటోంది. ఒక వారం క్రితం ఎవరో తాసీల్దారుగారు అది చూసి ఖాయపర్చుకున్నారని కర్ణాకర్ణిగా విన్న శంకరం సాయంత్రంపూట ఆయన మందీ మార్బలంతో దిగటంతో వెయ్యి ఏనుగుల బలం పుంజుకున్నాడు.

ఆ మందీ మార్బలంలో అతగాడిని ఆకర్షించినది, బండిలోంచి తమలపాకు లాంటి పాదానికి, చెప్పుకి అరవై డిగ్రీల కోణం ఉండి అందంగా బయటికి చాచిన కాలు, ఆ వెంటనే అటువంటిదే మరొకటి, పాలనురగలాంటి పట్టుచీర, ఆపై సన్నటి నడుము, వంపులు దిద్దుకున్న శరీరం, మెరమెరలాడే వెల్వెట్ జాకెట్టు, పచ్చటి మెడని చుట్టుకుని సన్నజాజుల నెక్లెసు, అందంగా కొనతేలిన గడ్డం, దొండ పండుల్లాంటి పెదిమలు, అందమయిన ముక్కు, రింగులకి అందాన్నిచ్చిన చెవులు, మీనాక్షి అనదగిన కండ్లు.... బండిలోంచి దిగుతున్న ఆ అమ్మాయిని చూస్తూనే కొయ్యబారిపోయాడు శంకరం.

ఒక క్షణంలో సగంసేపు కనుల చివర నుండి అతన్ని చూసి, "నాన్నా మరచెంబు

*చిత్రకారుడు : బాపు (1961)*

ఎక్కడ పెట్టావు?" అనడిగింది తాసీల్దారు గారిని.

'వీణ మీటినట్లుంది' అనుకున్నాడు శంకరం మనస్సులోనే.

తండ్రి అందిచ్చిన మరచెంబు పుచ్చుకుని అడుగులో అడుగు వేసుకుంటూ తమ భాగంవైపు కదిలిపోతున్న ఆ అమ్మాయిని చూస్తూ 'హంసగమన' అని కూడా అనుకున్నాడు శంకరం.

కాసేపు హడావుడిగా నలుగురి కంటా పడేట్టు తిరుగుదామనుకుని ఇంట్లోకి వెళ్లి డ్రస్సు మార్చుకుని, తలకాయ తీరు నచ్చక – నచ్చనిది తలకాయ కాదనీ, తల మీద ఉన్న జుట్టనీ గమనించ ప్రార్ధన – అద్దంతో కుస్తీపట్టి బయటపడేంతలో కారుచీకట్లు కమ్ముకొచ్చాయి. తనింత కష్టపడ్డానన్న జాలి మీద నయినా తాసిల్దారుగారమ్మాయి ఒక్కసారి బయటకు రాకపోతుందా అన్న ఆశతో బట్టలు నలగకుండా తొమ్మిది దాకా కాంపౌండు గేటు దగ్గర తచ్చాడిన శంకరాన్ని నిరాశే వరించింది.

'ఈ చీకటి ఒకటి నా ప్రాణానికి! అయినా ఏం కొంప ముంచుకుపోయిందని – ఇంకో గంటయాక పడకూడదూ? నా తలకాయలా ఉంది?' అనుకున్నాడు విసుగ్గా శంకరం.

అంతలోనే ఆ తలకాయ గురించిన నగ్నసత్యం ఒకటి స్ఫురించింది అతనికి. అది తనకి తలమాసిందని, తలమాసిన వాళ్లని అందమయిన అమ్మాయిలు ప్రేమించకపోగా కనీసం కన్నెత్తయినా చూడరని.

'రేపొద్దున్న తెల్లవారగానే మొదటి పని అది. తలంటుకుని శుచి అయిన బట్టలు కట్టుకుని' – అనుకుంటూ ఇంట్లోకి వెళ్లిపోయాడు, అప్పటి ఆశాభంగాన్ని రేపటి ఆశగా మార్చుకుని.

అక్కడా అక్కడా ఆకలయిన పిల్లకాకులు అరుస్తుంటే శంకరంకి మెలుకువ వచ్చేసి ఆపడాన సైకిలేసుకుని వీధినపడి మరో అరగంటకల్లా ఇంటికి చేరుకుని తలనిండా ఇంత నూనె పూసుకుని కుంకుడుకాయ రసం కలుపుకుని పంపుకింద చేరాడు.

రాత్రి దిగిన తాసిల్దారుగారి అమ్మాయితో పరిచయం చేసుకుని, 'మీ అమ్మ లేకపోయినా ఆ లోపం రానివ్వకుండా చూసే బాధ్యత నాద'ని హామి యిచ్చి దీపంలాంటి ఆ అమ్మడి అందాన్ని నెమరువేసుకుంటూ వస్తున్న సావిత్రమ్మగారికి కొడుకు సత్ప్రవర్తన ఒక పట్టాన అర్థం కాలేదు. తొమ్మిది గంటలకిగాని బ్రష్ నోట్లో పెట్టని కులదీపకుడు ఇలా మంచి బాలుడిలా తల రుద్దుకుంటూ వుంటే కళ్లు చెమ్మగిల్లాయి.

"వెర్రినాగన్నా – తలంటుకుంటానని మాటమాత్రం అంటే వేడినీళ్లు ఫెళ్లున కాచేదాన్ని కదరా" అంటూ నురుగు పోద్దామని దగ్గరకు రాబోయింది.

అది పసిగట్టిన శంకరం – అమ్మల సహాయం ఆపేక్షించే కొడుకులని కాలేజీ అమ్మాయిలు ప్రేమించరన్న సూక్తి గుర్తు చేసుకుని ఆమెని అటకాయించాడు. పోనీ నీళ్లు పోద్దామంటే అందుకు కూడా ఒప్పుకోలేదు.

ఆవిడకి విసుగుపుట్టి వెళ్లిపోయింది.

పంపటం అయితే పంపేశాడుగాని అలవాటులేని పని అవటం వలన కళ్లలోకి నురుగు పోయి కళ్లు మండి ఆపైన ఒళ్లు మండి చెంబుడు నీళ్లు పోసుకుందామని హడావుడిగా చేతి కందినది పుచ్చుకోబోయాడు.

"నూనె గిన్నె" అన్నది ఒక కోమల స్వరం – నెరవీడిన నేల మీద తొలకరించినట్టు.

శంకరం మనసు గిజగిజలాడింది. 'వెదకపోయిన కంచా వెయ్యేళ్లు వర్ధిల్లు' మనుకుంటూ మరో వైపు చేయిజాపాడు.

"కుంకుడు రసం" అది అదే స్వరం. దూకివస్తున్న సెలయేరులా నవ్వు వినబడి గబుక్కున ఆగిపోయింది.

బుద్ధి తెలిసినప్పటినుండి తపస్సులోనే గడిపిన భక్తుడికి దేవుడు ప్రత్యక్షమయినపుడు అతను కళ్లు తెరవలేకపోయినప్పటి పరిస్థితి ఎటువంటిది?

కళ్లు తెరవలేడు – తెరవకుండా ఉండలేడు. ఈసారి శంకరంకి ఉక్రోషం వచ్చింది. అయినా అణుచుకుని మరింత ఖంగారుగా చేతికందిన శాల్తీ పట్టుకోబోయాడు.

"పెసర కుడితి!"

ఈసారి నవ్వునాపుకున్న ప్రయత్నమేమీ కనబడలేదు. కిలకిల, గలగల నవ్వేసింది.

శంకరంకి ఒళ్లు మండిపోయింది.... 'చెట్టంత మగాడు కండ్లలో కుంకుడు రసం, నూనె వగయిరా పడి నానా యాతనా పడుతుంటే సాయం చేయకపోగా చోద్యం చూస్తోంది – పైగా నవ్వుతోంది. ఆఫ్టరాల్ ఆడపిల్ల!' అనుకుని మనస్సులో చడామడా తిట్టుకుని ఆ కోపంలోనే కళ్లు తెరిచెయ్యబోయాడు.

కనుబొమలని దేముడు పెట్టింది చెమట వగైరా జారి కంట్లో పడకుండానేగాని కుంకుడు రసం వంటి వాటి ముందు అవి తమ అశక్తత ప్రకటిస్తాయి.

"బాబోయ్!" అని గావుకేక పెట్టి కళ్లు గట్టిగా మూసుకుని కూలబడిపోయాడు శంకరం.

ఆ క్షణంలోనే చల్లటి నీళ్లు అతని తల మీద ఒక బిందెడు దాకా పడకపోతే ఏమయేవాడోగాని నీళ్లు పడ్డాయి కాబట్టి ఆ ప్రశ్న ఉత్పన్నం కాలేదు. హడావుడిగా కళ్లు నులుముకుని చూశాడు.

ఖాళీ బిందెని పట్టుకుని పక్కన వున్న ఇంకో పంపు దగ్గరకు పోతూ ఒక్కసారి వెనక్కి చూసి సన్నగా నవ్విన అమ్మాయి కనబడింది అతనికి.

పంపు దగ్గర శంకరం తల్లి నిలబడి ఉంది – "పోయకుండా ఉండాలిసింది పార్వతీ! లేకపోతే ఇందాక నీళ్లు పోస్తారా నాయనా అంటే బెట్టు చేశాడు. నేను మర్చిపోయి ఆ చెంబు పట్టుకొచ్చేశాను" అంటోంది.

బుద్ధిమంతురాలిలాగా చిన్నగా, వినయంగా నవ్వేసింది

(మిగతా భాగం పత్రికలో చదవండి)




# జీనాదేవీయం

ఎప్పటి నుంచో నాకు ఓ తీరని కోరిక...
ఓ అయిదు తరాల నవల రాయాలి...
ఓ మాగ్నమ్ ఓపస్!
బుచ్చిబాబుగారి
'చివరకు మిగిలేది' లాగా...
రావి శాస్త్రిగారి
'రత్తాలు - రాంబాబు' లాగా...
ఎలా ప్రారంభించాలి?
అన్ని తరాలు ఎలా ఊహించాలి?
ఆ అయిదు తరాలు మేమే
ఎందుక్కా కూడదూ!
ఊహ, కల్పన అవసరం లేదు.

మా అమ్మమ్మ మొదలు, మా మనవల
వరకూ అన్నీ తెలిసిన జీవితాలే!
మేము పెరిగిన వాతావరణం, ఉమ్మడి
కుటుంబాలు, ఆప్యాయతలు, విలువలు
ఇప్పుడు ఎలా ఏట్లో కలిసిపోయేయో,
డబ్బు మనిషిని ఎలా విషంగా
మార్చేసిందో ఈ తరానికి చెప్పాలి.
అవసరం కూడా!

అదే..... **జీనాదేవీయం!**

దీన్ని ఆటోబయోగ్రఫీ అనాలా???

— జీనాదేవి

త్వరలో ప్రారంభం!

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.